నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
బుధవారం | ఆగస్టు 21. 2024 | www.navatelangana.com

ఇన్‌చార్జి ఎంపీవోగా సుధీర్‌కుమార్

నవతెలంగాణ-పెద్దవూర



మండల నూతన అడిషనల్ ఎంపీఓగా సుధీర్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. త్రిపురారం ఎంపీడీఓ పూర్తి బాధ్యతలు చేపడుతూ పెద్దవూర ఇన్‌చార్జి అడిషనల్ ఎంపీఓగా బాధ్యతలు స్వీ కరించిన సుధీర్‌కుమార్‌ను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ వృత్తిపరంగా తనపై న మ్మకంతో పెద్దవూర ఎంపీవోగా బాధ్యతలు స్వీకరించినందున మండలంలోని గ్రామాల అభివృద్ధికై పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి,కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో రాజీవ్ గాంధీ తనదైన ముద్ర

నవతెలంగాణ-చండూరు

భారత దేశ ప్రధాన మంత్రిగా పరిపాలనలో గొప్ప సంస్కరణలు, విధానాలు అమలు చేసి రాజకీయాల్లో రాజీవ్ గాంధీ తనదైన ముద్ర వేశారని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, నల్లగొండ ట్రస్మా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు కొనియాడారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో బస్టాండ్ సమీపం వద్ద మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ అధ్వర్యంలో రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్, కల్మికొండ జనార్దన్, నల్లగంటి మల్లేశ్, ఆంజనేయులు, బొమ్మరబోయిన సైదులు, సంకోజు బ్రహ్మాం, పున్న ధర్మేందర్, ఐతరాజు మల్లేష్, పన్నాల లింగయ్య, గంజి వెంకటేశం, రాపోలు వెంకటేశం, జావిద్, కారింగు రవి, వెంకన్న, కర్నాటి శ్రీను, గంటకంపు అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వర్షాలతో నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదే శించారు. మంగళవారం ఆయన జిల్లా, మండల స్థాయి అధికారులతో వివిధ అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు వారి పరిధిలో వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను తక్షణమే గుర్తించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, మనుషులు, జంతువులకు ఎలాంటి ప్రాణ హాని జరగకుండా చూడాలని, అలాగే ఆస్తి నష్టం జరగకుండా చూడాలని, పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరూ నివాసం ఉండకుండా ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కంచె లేని ట్రాన్స్ఫార్మర్లు, పడిపోయిన, వంగిపోయిన, తుప్పుపట్టిన విద్యుత్ స్తంభాల వల్ల షార్ట్ సర్క్యూట్ వంటివి జరిగి ప్రమాదం సంభవించేందుకు ఆస్కారం ఉన్నందున వాటిని గుర్తించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. పడిపోయేందుకు, పెచ్చులూడేందుకు ఆస్కారం ఉన్న పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులను ఉంచవద్దని, ముందే ఖాళీ చేయించి సురక్షిత గదులలో ఉంచాలని ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా గురువారం నాటికి జ్వరసర్వే పూర్తిచేయాలని, మరో వారంరోజుల పాటు ఈ విషయం అనుసరించాలని, వచ్చే శుక్రవారం ఈ అంశంపై ప్రత్యేకించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు చెప్పారు. వనమహోత్సవం కింద వారంలోపు ఆయా శాఖలకు జిల్లా వ్యాప్తంగా ఇచ్చిన మొక్కలు నాటే లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. హెచ్ఎండిఏ నుండి లక్ష ఆరువేల పొడవాటి మొక్కలు తెప్పిస్తున్నందున పెద్ద మొక్కలే నాటాలన్నారు. ఎక్కడైనా మొక్కలు లేనట్లయితే మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రుణమాఫీకి సంబంధించి అన్ని మండలాలలో ఫిర్యాదులు లేకుండా చూడాలని,వచ్చిన ఫిర్యాదులన్నింటిని పరిష్కరించి రైతులకు రుణమాఫీ అయ్యేలా చూడాలని చెప్పారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చే యాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిపిఓ మురళి, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు మాట్లాడగా, ఈ టెలి కాన్ఫరెన్స్ కు మండలాల ప్రత్యేక అధికారులు, ఆర్డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఏపిఓలు, తదితరులు హాజరయ్యారు.

కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం అయన ఖమ్మం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో భారీ వర్షాలు, ధరణి, నూతన రెవెన్యూ చట్టంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వాతావరణశాఖ హెచ్చరికల మేరకు రానున్న 5 రోజులపాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని, అందువల్ల జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండడంతో పాటు, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని, ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, స్థానిక పరిస్థితుల ఆధారంగా పాఠశాలలకు సెలవు ప్రకటించడం లేదా నడిపించడం చేయాలని అన్నారు. ప్రస్తుత రెవెన్యూ చట్టంలో మార్పులతో తీసుకురానున్న కొత్త రెవిన్యూ చట్టంపై ఈనెల 23, 24 తేదీలలో జిల్లా స్థాయిలో వర్క్ షాప్ నిర్వహించి మేధావులు, సీనియర్ సిటిజన్ల అభిప్రాయాలను తీసుకొని రాష్ట్ర స్థాయికి పంపించాలని ఆయన కోరారు. ధరణి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్లు పెండింగ్లో ఉన్న అన్ని ధరణి సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి మాట్లాడుతూ సాగునీటి ట్యాంకులు, చెరువులు, కుంటల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, వంకలు, కల్వర్టులు పొంగి ప్రవహిస్తున్న చోట ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, అవసరమైతే ట్రాఫిక్ ను మళ్ళించాలని తెలిపారు. ఈ నెల 25 వరకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసిందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులు అన్నింటిని ఒక కొలిక్కి తీసుకురావాలని, ఎక్కడైనా సందేహాలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఇతర అధికారులు రాష్ట్రస్థాయి నుండి హాజరుకాగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,ఆర్డిఓ లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

షరతుల్లేకుండా రుణ మాఫీ చేయాలి

నవతెలంగాణ-పెద్దవూర

ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షలు రుణ మాఫీ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం భారతీయ జనతాపార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డి ఆదేశాల మేరకు, మండల అధ్యక్షులు ఎరుకొండ నరసింహ ఆధ్వర్యంలో రైతులందరికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని నాగార్జునసాగర్- హైదరాబాద్ ప్రధాన రహదారిపై మండలకేంద్రంలో రైతులతో కలిసి ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఏరుకొండ పద్మ, నియోజకవర్గ నాయకులు పాల్తి శంకర్‌నాయక్, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు జూలకంటి మట్టారెడ్డి, మండల నాయకులు పల్లబోయిన ఆంజనేయులు,కళామండలి స్టేట్ సభ్యులు కోమల వెంకటేశ్వర్లు, ఎస్టీ మోర్చా మండలఅధ్యక్షులు దేగవత్ జగన్‌నాయక్, రమావత్ సుమన్, మండల నాయకులు చందా వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

దేవరకొండ: రూ.2లక్షల రైతు రుణమాఫీ చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరికి నిరసనగా బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో మహా ధర్నా నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్‌నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్, జిల్లా ప్రధానకార్యదర్శి చేనమోని రాములు, వస్కుల సుధాకర్, గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్ నాయక్, జిల్లా అధ్యక్షులు బాలాజీనాయక్, బీజేపీ



అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, గుండాల అంజయ్య, భిక్షపతిజాదవ్, గణేష్ మోడి, రాష్ట్ర మీడియా కన్వీనర్ వినోద్ రాథోడ్, జల్దా భాస్కర్, సహదేవులు, నాగిళ్ల ఆంజనేయులు, అంజినాయక్, చండీశ్వర్ పాల్గొన్నారు.

పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని ధర్మపురం గ్రామంలో జాగృతి ప్రాజెక్టులో భాగంగా మంగళవారం యల్డిసి (LDC), దేశపాండే, బాయిర్‌క్రాప్ సైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు పత్తిలో వచ్చు గులాబీరంగు పురుగు యొక్క యాజమాన్యం గురించి రైతులకు వివరించారు.ఈ సందర్భంగా బేయర్ క్రాఫ్ సైన్స్ ఆఫీసర్ డి.లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఈ సమయంలో గులాబీరంగు పురుగు వచ్చే అవకాశం ఉన్నదన్నారు.రైతులు విత్తనాలు వేసిన 45 రోజుల నుండి గులాబీరంగు పురుగు ఉనికిని గమనించడానికి లింగాకర్షక బుట్టలు అమర్చి వరసగా 3 రోజులు బుట్టలలో 8 తల్లిరెక్కల పురుగులు పడడం గమనించాలన్నారు.తర్వాత పురుగు మందులను పిచికారి చేసుకోవాలన్నారు.కంపెనీ ప్రతినిధి చిట్టిమల్లి అఖిలేష్ మాట్లాడుతూ పత్తి నాణ్యత కాపాడుకొని మంచి దిగుబడి పొందాలని చెప్పారు.దేశ్‌పాండే ఫౌండేషన్ పియు మేనేజర్ జొన్నల హరీష్ మాట్లాడుతూ పత్తి పంటలో సుస్థిరపద్ధతుల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎల్‌డీసీ అసి స్టెంట్ మేనేజర్స్ అఖిలేష్, రావుబ, బేయర్ కంపెనీ నుండి లక్ష్మీ నారాయణ, దేశ్పాండే ఫౌండేషన్ పియు మేనేజర్ జొన్నల హరీష్, ఫీల్డ్ ఫెసి లిటేటర్స్ సుమారు 120 రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 120 మంది రైతులకు ఒక్కొక్కరికి 8 చొప్పున లింగాకర్షక బుట్టలు ఉచితంగా పంపిణీ చేశారు.



'డిండి' డీపీఆర్‌ను ఆమోదించే వరకు పోరాటం ఆగదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



జిల్లాలో నిత్యం కరువు కాటకాలకు గురవుతూ ఫ్లోరైడ్ ప్రాంతాలైన మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు తమ పోరాటం ఆగదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం గట్టుప్పల మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డిపిఆర్‌ను ఆమోది ంచకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. మునుగోడు, దేవరకొండ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు, అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు తరహా తమ ప్రాంతాలకు కూడా అన్ని అనుమతులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గట్టుపల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, ఖమ్మం రాములు, కర్నాటి వెంకటేశం, పెద్దగాని నరసింహ, ముసుకు బుచ్చిరెడ్డి, కర్నాటి యాదయ్య, పసుపుల చెన్నయ్య వాయిల్ల శంకరయ్య, కిన్నర బిక్షమయ్య, గుంటూరు విశ్వనాథం, నల్లవెల్లి బిక్షం, బొబ్బల చంద్రయ్య, ఎండి రబ్బాని, దుబ్బాక శంకరయ్య, పసుపుల రాములు, తిరుపతయ్య, మంగ యాదయ్య పాల్గొన్నారు.

సాంకేతిక విప్లవం.. రాజీవ్ గాంధీ ఘనతే

- డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పారిశ్రామిక విప్లవాన్ని తీసుకొచ్చి దేశానికి కంప్యూటర్ ను పరిచయం చేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా మంగళవారం నల్గొండలోని హైదరాబాద్ రోడ్డులో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశ యువతకు రాజీవ్ గాంధీ స్ఫూర్తి అని, ఆయన ఆశయ సాధనతో ముందుకు పోతున్నామని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, జూలకంటి శ్రీనివాస్, కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమణి రెడ్డి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు బీసం కరుణాకర్ రెడ్డి, ఇంతియాజ్, గురిజ వెంకన్న, దుబ్బ అశోక్ సుందర్, మామిడి కార్తీక్, పాదం అనిల్, దాసరి విజయ్, వడ్డేపల్లి కాశీరాం, పిల్లి గిరి, అంజయ్య, సదాలక్ష్మి, నిర్మల పాల్గొన్నారు.

21న భారత్ బంద్

- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 21న భారత్‌బంద్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లిరవి తెలిపారు.నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుదారు.ఎస్సీ,ఎస్టీ ఉపవర్గీకరణకు రాష్ట్రాలకు స్వేచ్ఛ కల్పిస్తూ ఇచ్చిన సుప్రీంకోర్టును నిరసిస్తూ 21వ తేదీన దేశంలోని వివిధ దళిత సంఘాలు అన్ని భారత్ బంద్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. భారత్ బంద్‌ను మాల, మాల ఉపకులాల ప్రజలు, ప్రజా సంఘాలు అందరు కలిసి తమవంతుగా జయప్రదం చేయాలని కోరారు. బంద్‌కు ప్రజలు సహకరించాలని మరొకసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొప్పని నగేష్, మాలమహానాడు జాతీయ విద్యార్థి ప్రధానకార్యదర్శి తాళ్లపల్లి సురేష్, ఎస్టీ సంఘం రాష్ట్ర నాయకులు రామారావునాయక్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ నాగటి జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో దేవరకొండ ఆర్టీసీ డిపో ఆక్యుపెన్సీ రేషియోలో మొదటి స్థానం

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ ఆర్టీసీ డిపో రాఖీపౌర్ణమి పండుగ సందర్భంగా సోమవారం ఆక్యుపెన్సీ రేషియో(ఓ.ఆర్)లో ఉమ్మడి నల్గొండ రీజియన్‌లో మొదటి స్థానం, రాష్ట్ర స్థాయిలో 5వ స్థానం సాధించినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు తెలిపారు. మంగళవారం డిపోలో కేక్ కట్ చేసి సంస్థ ఉద్యోగులకు, కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబురాలు చేసుకున్నారు. అనంతరం డీఎం రమేష్‌బాబు మాట్లాడుతూ రాఖీపౌర్ణమి రోజు 143.74 శాతం ఆక్యుపెన్సీ రేషియో(ఓ.ఆర్)తో రూ.46.78 లక్షల ఆదాయం సమకూరిందని తెలిపారు. 51,095 కిలోమీటర్లు బస్సులు నడిపి 68,457 మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చినట్లు తెలిపారు.ఉమ్మడి నల్గొండ రీజియన్ పరిధిలో 1వస్థానం, రాష్ట్రస్థాయిలో 5వ స్థానంరావడం సంతోషకరంగా, గర్వంగా ఉందన్నారు.డిపోలోని ఉద్యోగులు, కార్మికులు సమిష్టి కృషితో కలిసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు.ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తూ మంచి ఫలితాలు రాబడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానంలో డిపోను నిలపాలని ఆశిస్తున్నట్లు సిబ్బందికి పలు సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డుకు చెందిన షేక్ బిజన్ బీ కుమారైను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనారోగ్యంతో మరణించిన సామ లక్ష్మీ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఇటీవలే అనారోగ్యంతో మరణించిన సామ కమలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

పోలీసులను పక్కదారి పట్టించిన లారీ ఓనర్ అరెస్టు

- సీఐ వీరబాబు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



ఫైనాన్స్ తీసుకున్న డబ్బును ఏగవేతకు ప్రయత్నించి పోలీసులను పక్కదారి పట్టించిన లారీ ఓనర్ అడ్డంగా దొరికిపోయిన సంఘటన మిర్యాలగూడ రూరల్ పరిధిలో చోటుచేసుకుంది. మిర్యాలగూడ సిఐ వీరబాబు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం పంచాయితీ పరిధిలోని దుర్గనగర్‌కు చెందిన బండారపు నాగార్జున ఇండో స్టార్ ఫైనాన్స్ లో లారీ కొనిగొలు చేశాడు. దీనికి గాను ఫైనాన్స్ కు నెలకు రూ. 54 వేలు చెల్లిస్తున్నాడు అయితే ఫైనాన్స్ ఎగ్గొట్టేందుకు లారీ దొంగతనం జరిగిందని నమ్మించి పోలీసులకు ఫిర్యాధు చేశాడు. ఈ ఏడాది మే 22న విశాఖపట్నం లో 10 టన్నుల ఐరన్ స్క్రాప్ ను మహరాష్ట్ర లోని కొల్లాపూర్ లోని జె.కె కంపనీలో అన్ లోడ్ చేయాల్సి ఉంది. దీంతో మార్గ మాధ్యంలో తన నివాసమైన దుర్గనగర్‌లో లారీని నిలిపి పథకం పన్ని కనగల్ మండలం చిన్న సూరారం గ్రామానికి చెందిన తన సమీప బంధువైన బొడ్డుపల్లి అనిల్ తోటలో లారీని దాచిపెట్టాడు. కుట్ర జరుగుతుందని అనుమానించిన పోలీసులు విచారణ జరిపించారు. విచారణలో దాచిపెట్టిన లారీని తోటలో గుర్తించారు. లారీని పరిశీలించగా దాని రిజిస్ట్రేషన్ నెంబర్ కానపడకుండా అనవాలు చేర్పివేశాడు.ఇంజన్ నెంబర్ అధారంగా లారీని గుర్తించి లారీ యాజమానీ గుట్టు రట్టు చేశారు. దీంతో లారీ యాజమానిపై కేసు నమోదు చేసి 12లక్షల విలువ చేసే ఐరన్ స్క్రాప్, 10 లక్షల విలువ గల లారీ, యాజమాని సెల్ పోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో రూరల్ ఎస్ ఐ నరేష్ ,ఎ ఎస్ ఐ లు గఫర్, రాములు నాయక్ పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో రాజీవ్‌గాంధీ పాత్ర కీలకం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా రాజీవ్‌భవన్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి చౌరస్తాలో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలేసి ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్ ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి సుస్థిర పాలన అందించి దేశ ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు చేసి, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్‌గాంధీకి దక్కుందమన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహా నీయుడు రాజీవ్‌గాంధీ అన్నారు.అదేవిధంగా మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డీసీసీప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్ముడబోయిన అర్జున్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల బక్కారెడ్డి, మేడ సురేందర్‌రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య,పట్టణ అధ్యక్షులు చాంద్‌పాషా, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, అజయ్,జిల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మర్రిగూడ :మండలకేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ మేతరియాదయ్య, ఎలిమినేటి రవీందర్‌రావు, మాజీ సర్పంచ్ మాస నీలిమచంద్రశేఖర్, మాజీఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, ఎలిమినేటి సత్తిరెడ్డి, జమ్ముల వెంకటేష్‌గౌడ్, ఈదరాములు, పొనుగోటి శేఖర్, ఎడ్లముత్తయ్య, సిలివేరు యాదయ్య,ఎండి ఇబ్రహీం, అయితగోని వెంకటయ్య, పగడాల లింగయ్య, శ్రీనునాయక్, సిర్పంగిశ్రీనివాస్, లింగారెడ్డి, అయితగోని నర్సింహ పాల్గొన్నారు.

చిట్యాల: చిట్యాల పట్టణంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతిని మంగళవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి అని, తన చివరి ఊపిరి ఉన్నంతవరకు దేశం కోసం అవిశ్రాంతంగా శ్రమించి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు భారతరత్న మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, మారగొని ఆంజనేయులు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన డ్రైవర్ బొజ్జ శరత్ అనారోగ్యంతో బాధపడుతూ వెన్నుపూసకు ఆపరేషన్ చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుడగా.. మంగళవారం శ్రీరామాంజనేయ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు బాధితుడి ఇంటికి వెళ్లి ఆరోగ్యం గురించి తెలుసుకుని 10వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు లోడె సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పాకాల ఉపేందర్, కోశాధికారి పాలకూరి రాకేష్, సభ్యులు మెట్టు అచ్చాలు, వలిగొండ సత్యనారాయణ, మెట్టు నాగశంకర్, నందిపాటి మహేష్, వొంగూరి మల్లేష్, ఈరమల్ల బాలరాజు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్




నకిరేకల్ పట్టణంలోని ఎస్సీ కాలనీలో రేపు (ఈ నెల 22న) నిర్వహించబోయే శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పర్యవేక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

రంగారెడ్డికి పరామర్శ..

కాలికి శస్త్రచికిత్స చేసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న చందుపట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రంగారెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. అతని వెంట అబ్దుల్ మాజీద్, వంటేపాక యాదగిరి, చనగోని రాజశేఖర్, పందిరి సతీష్, వంటేపాక నక్షత్, నర్సింగ్ మహేష్, వంటేపాక విక్రమ్, నల్గొండ మహేష్, వంటేపాక సతీష్, నాగరాజు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి

నవతెలంగాణ-చండూరు



గుండె పోటుతో యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం మండల పరిధిలోని ఇడికుడ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఇరిగి కృష్ణకుమార్(34) మర్రిగూడ మండలంలోని భీమనపల్లి గ్రామానికి శుభాకార్యం నిమిత్తం వెళ్ళాడు. మంగళవారం కడుపులో నొప్పిగా ఉందనడంతో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు వున్నారు. యువకుని మృతితో గ్రామంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి.

రేపు ఎంజీయూలో జాబ్‌మేళా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ సెల్, మ్యాజిక్ బస్సు ఆధ్వర్యంలో ఐటి, నాన్ ఐటి రంగాల్లో ప్రముఖ సంస్థలైన టెక్ మహేంద్ర, టెలి పెర్ఫార్మెన్స్, ఇన్విసెంట్, ఆస్పైర్స్ సాఫ్ట్వేర్, జన్వాక్ట్ వంటి సంస్థల్లో గురువారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తి వివరాల కొరకు 9010203857 సంప్రదించవచ్చు అని చెప్పారు.

పిడుగుపాటుకు గేదె మృతి

నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం మండలం బండమీదిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ఉదయం తెల్లవారుజామున పిడుగుపాటుకు గురైన పాడి గేదె వివరాలకు వెళ్తే మహిళా రైతు కప్పల సైదమ్మ పాడిగేదె అకాల వర్షానికి పిడుగుపడి గేదె మృతి చెందారు.మహిళా రైతు మాట్లాడుతూ రూ.90వేల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

బీఆర్ఎస్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండల కేంద్రంలోని వీరయ్య ఇంటి వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి అధ్యక్షతన మండల బీఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయి కమిటీని మంగళవారం ఎన్నిక చేశారు. ఎన్నికైన వారిలో ఉపాధ్యక్షులు ఎండి అఫ్జల్, మట్టపల్లి పుల్లయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, కోశాధికారిగా పోలూరి వేణురెడ్డి, ప్రచార కార్యదర్శిగా ఎస్‌డి సైదా, సహాయ కార్యదర్శి దారావతు రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా పోరెళ్ల సత్యనారాయణ, బానోతు ప్రసాద్, రామినేని పూర్ణచందర్ రావు, గరిడేపల్లి సైదులు, బెల్లం కొండ ఏడుకొండలు, గౌరవ సలహాదారులుగా ఐతన బోయిన వెంకటేశ్వర్లు, కల్వకుంట్ల బిక్షమయ్య, పందిరి వీరయ్య, కరిష మోజెస్ ,చిత్తలూరి సుధాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నియామక కమిటీ తక్షణమే అమలులోకి వస్తుంది అని తెలియ చేశారు. అనంతగిరి మండలంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

సూరయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

నవతెలంగాణ-చిలుకూరు



కందర బోయిన సూరయ్య(46) మృతి సీపీఐ(ఎం) పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ మండల కార్యదర్శి నాగాటి రాములు అన్నారు. మంగళవారం మండలంలోని బేతవోల్ గ్రామానికి చెందిన కందర బోయిన సూరయ్య ఉదయం హార్ట్ ఎటాక్ రావడంతో మరణించగా ఆయన భౌతిక గాయంపై ఎర్ర కండువా కప్పి నివాళులు అర్పించి మాట్లాడారు. కందర బోయిన సూరయ్య చిన్నతనం నుండి కమ్యూనిస్టు పార్టీ ఆశయాలను పునికి పుచ్చుకొని సిద్ధాంతాల కోసం పరితపిస్తూ పార్టీ కోసం కార్యకర్తల కోసం నిరంతరం పాటుపడేవాడన్నారు అటువంటి వ్యక్తి అకస్మాత్తుగా చనిపోవడం కార్యకర్తలకు పార్టీకి తీవ్రమైన నష్టం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ బత్తిని అలివేలు వెంకటయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిల్లి వీరమల్లు లింగయ్య గట్టు లింగయ్య అమర బోయిన కృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

విజృంభిస్తున్న విష జ్వరాలు

- నెలరోజులుగా భారీగా పెరిగిపోతున్న జ్వరపీడితుల సంఖ్య
- ముందస్తు చర్యల లేమితో ప్రజలకు తప్పని తిప్పలు
- ప్రభుత్వాస్పత్రుల్లో సరైన వైద్యం అందడంలేదని ఆరోపణలు
- పేదలను నిలువుదోపిడీ చేస్తున్న ప్రయివేటు ఆస్పత్రులు

నవతెలంగాణ-మునగాల

మండలంలో విషజ్వరాలు ప్రజలను వణికిస్తున్నాయి. ఏ ఇంట చూసినా అంటు రోగాలతో అల్లాడుతున్నారు. గత నెల రోజులుగా విషజ్వరాలు విజృంభించటతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని తాడువాయి గ్రామంలో గత నెల మొదటి వారంలోనే విషజ్వరాలు మొదలయ్యాయి. ఇంటింటా ప్రజలు జ్వరాల బారిన పడ్డారు.

ఫలితమివ్వని పారిశుధ్య కార్యక్రమాలు..

తాడువాయి గ్రామంలో వారం పది రోజుల పాటు వైద్య సిబ్బంది అధికారులు గ్రామంలో మకాం వేసి నివారణ చర్యలు చేపట్టారు. తాహశీల్దారు వలిగొండ ఆంజనేయులు, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ పారిశుధ్య పనులు మురుగు నీరు డ్రైనేజీలను దగ్గరుండి శుభ్రం చేయించారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. సమస్య సద్దుమణిగింది అనుకునేలోనే విష జ్వరాలు పలు గ్రామాలకు విస్తరించాయి. జ్వరాల తీవ్రత ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వర్షాకాలం పారిశుధ్యంపై ముందస్తు చర్యలు కరువైయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కలుషిత మంచినీరు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేని కారణంగా దోమలు ఈగల ఉధృతి బాగా పెరిగిపోయింది. దీంతో ప్రజలు డెంగీ టైఫాయిడ్ మలేరియా చికెన్ గున్యా వైరల్ ఫీవర్స్ వంటి ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడుతున్నారు. రోగాలను నయం చేయించుకునేందుకు బాధితులు అష్టకష్టాలు పడుతున్నారు.

పీహెచ్‌సీల్లో అందని సరైన వైద్యం..

మండలంలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు) ఉన్నాయి. రేపాల మునగాల గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తమకు సరైన వైద్యం అందటం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినవస్తున్నాయి. గత్యంతరం లేని పరిస్థితుల్లో ముందుగా గ్రామాల్లోని ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. జబ్బులు ఎంతకూ తగ్గక పోవటంతో మెరుగైన వైద్యం కోసం. కోదాడ సూర్యాపేట ఖమ్మం చివరకు హైదరాబాద్ వంటి నగరాల బాట పడుతున్నారు. అక్కడ ప్రయివేటు ఆసుపత్రుల్లో ప్రజలకు వైద్యం అందుబాటులో లేకుండా పోయింది. రోగాలను బూతద్దంలో చూపించి వేలకువేలు దోచుకుంటున్నారు. టెస్టుల కోసం డయాగ్నిస్ట్ సెంటర్ల వద్ద జనం జాతరలా కనిపిస్తున్నారు. అయింది కానిది పలు రకాల టెస్టులు చేసి రోగులను జలగల్లా పీల్చు తున్నారు . ప్లేట్ లేట్స్ పడిపోయాయని డా క్టర్లు బాధితులను భయపెడుతున్నారు. ప్రాణ భయం తో ప్రజలు ఆందోళన చెందుతూ వైద్యం కో సం అయిన కాడికి డబ్బులు కుమ్మరిస్తున్నారు.



జ్వరపీడితులను పరామర్శించిన తహశీల్దార్ (ఫైల్)

తూతూమంత్రంగా ఫీవర్ సర్వే..

మండలంలోని వందలాది కుటుంబాలు జ్వరాలతో తల్లడిల్లుతుంటే ఫీవర్ సర్వేలు మాత్రం తప్పుడు లెక్కలు చూపిస్తున్నాయి. ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతుంటే.. అసలు డెంగీ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్ విషజ్వరాలే లేవని సర్వే రిపోర్ట్‌లో చూపిస్తున్నారు. మునగాల పిహెచ్‌సి పరిధిలో 563 ఇళ్లను సర్వే చేసి 856 మందిని కలిశారు. అందులో కేవలం 8 మందికి మాత్రమే సాదారణ జర్వాలు వున్నట్లు గుర్తించారు. ఇంకా రేపాల పిహెచ్‌సిలో 689 ఇళ్లలో సర్వే చేసి 1608 మందిని విచారించారు. ఇందులో 7గురికి మాత్రమే మాములు జ్వరాలు వున్నట్లు నమోదు చేశారు. అయితే మండలంలోని 21 గ్రామ పంచాయితీల్లో కేవలం 15 మందికి మాత్రమే జ్వరాలు సోకినట్లు తెలుపుతున్నారు. అంటే సరాసరి ఊరికి ఒక్క జ్వరబాధితులే వున్నారు. వాస్తవంగా హెల్త్ సిబ్బంది ఇళ్లిలు తిరుగుతున్నారా ? లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నామమాత్రంగా ఒకటి రెండు కుటుంబాలను కలిసి ఫోటోలు దిగి ఇళ్లలో పకడ్బంబందీగా సర్వేలు చేస్తున్నుట్లు అధికారుల దృష్టికి తీసుకుపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. హెల్త్ డిపార్ట్మెంట్ క్షేత్ర స్థాయిలో ఫివర్ సర్వే నిర్వహించి జ్వరం పీడుతులకు సరైన వైద్య సహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



లైంగికదాడికి పాల్పడ్డ నిందితులను శిక్షించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

పశ్చిమ బెంగాల్‌లో వైద్య విద్యార్థినిని అతి కిరాతకంగా హత్య చేసిన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. హత్యకు నిరసనగా మంగళవారం స్థానిక ప్రభుత్వ వైద్యాశాల ముందు జరుగుతున్న మెడికల్ విద్యార్థుల నిరసన దీక్షకు అయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. దోషులను గుర్తించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని అయన ఆరోపించారు. బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దేశ ప్రధాని ఇప్పటివరకు కనీసం స్పందించక పోవడం ఏమిటీ అని ఆయన ప్రశ్నించారు. కేంద్రం ప్రభుత్వం చూసీ చూడనట్లు వుంటుందని ఇది మనువాద రాజ్యాంగంలో రాసుకున్న సిద్ధాంతంలో బాగమని అయన విమర్శించారు. వైద్య విద్యార్థులకు రక్షణ చట్టం కేంద్ర ప్రభుత్వం తేవాలని డిమాండ్ చేశారు. కాలేజి, హాస్టల్ ఏరియాలో పోలిస్ చెక్ పోస్ట్ పెట్టీ నిరంతరం గస్తీ తిరిగాల్సిన అవసరం ఉందన్నారు. చనిపోయిన మెడికల్ విద్యార్థి తల్లీ దండ్రులకు న్యాయం చేయాలని, అసలైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. ఈ దీక్షలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, డి.వై.ఎఫ్.ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు జె నర్సింహారావు, డాక్టర్ పృథ్వి పాల్గొన్నారు.

బాటను కబ్జా చేశారని కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఏండ్ల తరబడి ఉన్న వ్యవసాయ బాటను బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేశారని, ఇదేమిటని అడిగితే రైతులపై దాడికి పాల్పడ్డారని ఈ విషయంపై పోలీసులు పట్టించుకోవడంలేదని మంగళవారం కలెక్టర్‌కు సదరు రైతులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 104, 105, 114, 129, 115, 116, 127, 130 అనుకోని వెళ్తున్న ఏండ్ల తరబడి ఉన్న వ్యవసాయ దారిని ఉపయోగించుకొని వ్యవసాయం చేస్తుండగా సర్వే నెంబర్ లోని 114, 115లో బీఆర్ఎస్ కు చెందిన ఒంటెద్దు రాఘవ రెడ్డి, చిట్టెపు నారాయణరెడ్డి, కోడిదల రాంబాబు, జనార్ధన్ రెడ్డి, రైతులకు దారి లేదని దారిని మూసివేసే ప్రయత్నం చేయగా రైతులందరు కలిసి అడ్డుకున్నట్టు తెలిపారు. అనంతరం టి పాన్ కట్టి సర్వేయర్‌తో సర్వే చేసి హద్దు రాళ్లు పాతించగా రెండేళ్ల తర్వాత వచ్చి రైతులు పెట్టిన హద్దురాళ్లను ఎవరూ లేని సమయంలో దారిని మూసివేశారన్నారు. అంతేకాకుండా ఫెక్ 13బి సృష్టించి పట్టా చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. దీనిపై పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



భూ సమస్యలపై తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-మునగాల

సాగు భూమిపై పెత్తందారులు ఆ గడాలు సాగిస్తున్నారని ఈ సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణాల అబ్రహం మంగళవారం తహశీల్దారుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపవరం గ్రామంలో సర్వే నెంబర్ 28 లో చెరువు శంఖం కింద ఉన్న భూమిలో ఆ గ్రామానికి చెందిన దళితులు సాగు చేసుకుంటున్నా రని తెలిపారు. సెంటు భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలైన సు రేపల్లి గోపి, సూరేపల్లి రమేష్, సు రేపల్లి శ్రీను, సూరేపల్లి నాగార్జున కుటుంబాలకు చెందిన వారు తన తాతలు తండ్రుల నుండి సాగు చే సుకుంటున్నారని గుర్తుచేశారు. అలాంటి భూమిపై గ్రామానికి చెం దిన గోపిరెడ్డి నాగిరెడ్డి అధికార పార్టీ నాయకుల అండతో దళితు ల పైన దౌర్జన్యానికి దిగుతున్నారని చెప్పారు. ఈ విషయమై కలెక్టర్ దృష్టికి తెచ్చామని చెప్పారు.

కారుపోతుల అంజన్న వర్ధంతి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం చౌరస్తాలో కారుపోతుల అంజన్న వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. అంజన్న చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తన పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి కమ్యూనిజం వైపు నడిపించిన చరిత్ర కారుపోతుల అంజన్నకు ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా నాయకులు కందుకూరి సోమయ్య, దళిత రాష్ట్రబహుజనుల నాయకులు కందుకూరి ప్రవీణు,రాష్ట్ర నాయకులు కందుకూరి ప్రవీను, పోరెల్ల లక్ష్మయ్య, దుస్స రామ్మూర్తి, జేరిపోతుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి పీవైఎల్ రాజకీయ శిక్షణా తరగతులు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22, 23 తేదీలలో మహబూబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో పగడాల వెంకన్న నగర్‌లో రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులు జరగనున్నాయి. ఈ రాజకీయ శిక్ష తరగతులను విజయవంతం కోరుతూ ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లెనిన్ ,మహేష్, రమేష్ లింగయ్య, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడం అన్యాయం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్వీ కళాశాల ముందు ధర్నా



నవతెలంగాణ-సూర్యాపేట

2021-24 బ్యాచ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు పైచదువుల కోసం సర్టిఫికెట్స్ ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బందులు పెట్టడం అన్యాయమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం స్థానిక ఎస్వీ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. సర్టిఫికెట్లు ఇవ్వమని విద్యార్థులు యాజమాన్యాన్ని కోరగా 30వేల నుండి 50వేల వరకు ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని చెబుతూ తీవ్రమైన ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని అవి ప్రభుత్వం చెల్లించట్లేదని పేర్కొన్నారు. విద్యార్థులు అవి చెల్లిస్తేనే ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను గత 20 రోజులుగా యాజమాన్యం తిప్పుకుంటుందని ధ్వజమెత్తారు. విద్యార్థులను కళాశాలలో జాయిన్ చేయించుకున్నప్పుడు కేవలం పరీక్ష ఫీజులు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని మాయమాటలు చెప్పి వారు జాయిన్ అయ్యాక ముక్కు పిండి ఫీజులు వసూలు చేయడం సరైనది కాదన్నారు. యాజమాన్యం సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో వివిధ ఎంట్రన్స్ పరీక్షలు రాసిన విద్యార్థులు కౌన్సిలింగ్ , సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు హాజరు కాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒకవైపు ప్రభుత్వం,యూజీసీ,సర్టిఫికెట్స్ ఇవ్వని కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ యాజమాన్యం పెడచెవిన పెట్టడం అన్యాయమని మండిపడ్డారు. పేద బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నాకు స్పందించిన యాజమాన్యం అనంతరం ఎలాంటి ఫీజులు తీసుకోకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వటం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్, కంపసాటి విష్ణు, కోడూరు భాస్కర్, భయ్యా మునేష్, పోతరాజు సంజయ్, మోదాల వినయ్, మట్టిపల్లి పవన్, జగదీష్, లోకేష్, ధరావత్ గంగోత్రి, గుండు విజయలక్ష్మి రమ్య, కుసుమ, శ్రీ సునీత పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- గడ్డం వెంకట్ రెడ్డి సంతాప సభలో టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి



నవతెలంగాణ-కోదాడరూరల్

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం జాప్యం చేయకుండా పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో టాప్రా, టీఎస్‌యూటీఎఫ్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడ్డం వెంకట్ రెడ్డి సంతాప సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే ప్రతిఫలాలు చెల్లించాలని కోరారు. గత మార్చి నెల నుండి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు నేటి వరకు బెనిఫిట్స్ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గడ్డం వెంకట్ రెడ్డి మృతి టాప్రా పోరాటాలకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో టాప్రా రాష్ట్ర ఉపాధ్యక్షులు సీతారాములు జిల్లా అధ్యక్షులు సోమయ్య ,జిల్లా కార్యదర్శి చుండూరు ప్రసాద రావు,టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ నల్గొండ జిల్లా టాప్ర అధ్యక్షులు జగదీష్ ,కోదాడ డివిజన్ టాప్ర అధ్యక్ష కార్యదర్శులు శివరామయ్య టి వీరబాబు యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి పౌరస్ స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.ఏ మంగ,జిల్లా అధ్యక్షుడు ఆర్ ధనమూర్తి, తులసి రామ్ ,పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, ముత్తవరపు రామారావు, రామ నరసయ్య యుటిఎఫ్ సంఘంలో పలు హెూదాలో ఉన్న నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో ధరల పట్టికను రెండు భాషల్లో ప్రదర్శించాలి



- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవ తెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రతి హాస్పిటల్ వారం రోజుల్లో హాస్పిటల్ కన్సల్టేషన్ ఫీజు వివరాలు, టెస్ట్‌ల ప్రకారం ఛార్జి రేట్ వివరాలు, సిబ్బంది వివరాలతో కూడిన బోర్డులనుహాస్పటల్ ముందు భాగంలో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్ యజమానులు, డాక్టర్లతో కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ఓపి, ఐపి కన్సల్టేషన్ ఫీజు వివరాలు, జనరల్ వార్డు, ఐసియు వార్డు ఫీజు వివరాలు, నర్సుల ఫీజు వివరాలు, ఆపరేషన్ ఫీజులకి సంబందించిన వివరాలు, అంబులెన్సు ఛార్జి వివరాలు, సిబ్బంది అర్హతలతో కూడిన వివరాలతో ఉన్న బోర్డులను తెలుగు, ఇంగ్లీష్ భాషలలో ప్రవేశంలోనే ప్రదర్శించాలని హాస్పిటల్ యజమానులకు, డాక్టర్లకు కలెక్టర్ సూచించారు. హాస్పిటల్స్ లను తనిఖీ చేయుటకు ఒక టీమ్స్ ఏర్పాటు చేయటం జరిగిందని, వారం తర్వాత జిల్లాలోని అన్ని హాస్పిటల్స్ తనిఖీ చేయటం జరుగుతుందని ఛార్జి రేట్ బోర్డులు ఏర్పాటు చేయకపోతే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డియంహెచ్‌ఓకి సూచించారు.

దరఖాస్తు చేసుకున్న వారికి తదుపరి వెంటనే రూల్స్ పాటించిన హాస్పిటల్ వారికి అనుమతి పత్రాలు జారీ చేయటం జరుగుతుందని, అలాగే ఆయుష్ విభాగంలో కూడా అనుమతులు పొందవచ్చని,

హాస్పిటల్స్ వారు 3 సంవత్సరాల వరకు మెడికల్ రికార్డ్స్ భద్రపరచాలని కలెక్టర్ సూచించారు. సేవాభావ ధృక్పదంతో వైద్యం చేయాలని కలక్టర్ తేలిపారు. ఈ కార్యక్రమంలో డి.యం.హెచ్.ఓ. కోటాచలం, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిటీడెంట్ డాక్టర్ శ్రీకాంత్,.డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ వెంకటేశ్వర్లు, ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం, డాక్టర్లు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే డ్రగ్స్ రహిత సమాజం..

డ్రగ్స్ నిర్మూలన కోసం అన్ని శాఖలు ఒకటిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో నషాముక్తి భారత్ అభియాన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం కమిటీ సభ్యులతో నిర్వహించారు. జిల్లాలో డ్రగ్స్ నిర్మూల కోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటిగా కలిసి పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, విద్యార్థులు అన్ని రకాల మాదకద్రయాలకు దూరంగా ఉండాలని, వాటిపై అందరికీ అవగాహన కల్పించాలని, జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు వాలంటీర్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేయాలని కలెక్టర్ కమిటీకి సూచించారు. డిఆర్‌డిఓ, డిడబ్ల్యుఓ వారి సంఘాల మిటింగులలో ఏజెండా ఐటమ్‌గా ముందుగా చర్చించాలన్నారు. గ్రామ పంచాయతీలలో జరిగే గ్రామ సభలలో కూడా డ్రగ్స్ నిషేధంపై చర్చించాలని, యువతకు, పెద్దలకు అవగాహన కలిగేలా కార్యక్రమాల నిర్వహించాలని కలెక్టర్ సూచించారు .మండల జిల్లా స్థాయిలో విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేకతపై వ్యాసరచన,డిబేట్, పోటీలు నిర్వహించాలని డీఈవో, డి ఏ ఈ ఓ కు కలెక్టర్ తెలిపారు. పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా వారి తల్లిదండ్రులకు



కౌన్సిలింగ్ ఇవ్వాలని కలెక్టర్ డీఈఓ కి సూచించారు. పాఠశాలలకు వంద మీటర్ల లోపున ఎలాంటి పాన్ షాపుల లాంటి దుకాణాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో మరకద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు డిఎస్పి రవి ఆదివోలు కోదాడ సూర్యనారాయణ హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు డిడబ్ల్యువో కే నరసింహారావు డైమండ్పెల్లం డిఈఓ అశోక్ డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్ డి ఏ ఈ ఓ బాలు నాయక్ సి సెక్షన్ సుబ్రహ్మణ్యం శ్రీనివాసరాజు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ఎక్సైజ్ అధికారి శీలం మల్లయ్య పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ కృషితోనే ఐటీ, టెలికాం రంగాల అభివృద్ధి

- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక జమ్మిగడ్డలో రాజీవ్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడారు. దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వారి స్పూర్తితో మళ్లీ దేశ సమగ్రతను కాపాడేందుకు పునరంకితమవుదామని తెలిపారు.



యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ కె దక్కిందన్నారు.

పెన్ పహాడ్ :

పేదల పెన్నిధి మహానేత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు, మండల నాయకులు దొంగరి సైదులు అన్నారు. మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. రాజీవ్ గాంధీ హయాంలో యువతకు టెక్నాలజీని ప్రవేశపెట్టి ఉద్యోగావకాశాలు కల్పించిన మహనేత రాజీవ్ అని కొనియాడారు. పేదలకు, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెదపోలు వెంకటేశ్వర్లు, బిట్టు భాస్కర్, పెదపోలు సునీల్, చింతమళ్ళ నవీన్, ఉదయ్, కిరణ్, శ్రీను, ఉపేందర్, సత్యం, ప్రేమ్ పాల్గొన్నారు.

హుజూర్ నగర్‌టౌన్: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానికంగా గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు, రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎరగాని నాగన్న గౌడ్, నాయకులు ముషం సత్యనారాయణ, చింతకాయల రాము, కుక్కడకు మహేష్, వీరబాబు, నాగేశ్వరరావు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే అని ఎల్సొజు నరేష్ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో రాజీవ్ చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్యమాజీ మార్కెట్ చైర్మన్ మూల అశోక్ రెడ్డి,నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ హఫీజ్,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్,ఎస్టీ సెల్ చైర్మన్ ప్రేమ్ ప్రసాద్,ఎస్సీ సెల్ చైర్మన్ బందెల్లి రవి, ఐ ఎన్ టి యు సి చైర్మన్ పానుగంటి గణేష్,మండల కాంగ్రెస్ నాయకులు దూపటి మల్లయ్య, దాచేపల్లి వెంకన్న, ధరావత్ రామోజీ పాల్గొన్నారు.

పిడుగు పడి రెండు పశువులు మృతి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



పిడుగుపడి రెండు పశువులు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని మాచినపెళ్లి గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది స్థానికులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన గుగులోతు రాములు తన పశువులను రాత్రి వ్యవసాయ బావి వద్ద చెట్టుకు కట్టేసి ఇంటికి వెళ్లారు. ఉదయం వచ్చి చూసే వరకు రెండు పశువులు వికితజీవిగా పడి ఉండడంతో రైతులు రోదించారు. రాత్రి వర్షానికి గాలి దుమ్ములకు పిడుగు పడి రాత్రికి రాత్రి అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సుమారు లక్ష రూపాయల విలువ చేసే తమ పశువులు మరణించడంతో తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | ఆగస్టు 21, 2024 | www.navatelangana.com

తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర రాజధాని సచివాలయంవ వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సంబంధించి స్థలపరిశీలన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మంగళ వారం నిర్వహించారు. డిసెంబర్ 9 నాటికి, రాష్ట్ర పరిపాలన కేంద్రమైన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన చేయాలన్న సంకల్పంతో ప్రజాప్రభుత్వం ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి పాల్గొన్నారు.



బొమ్మలరామారం ఏవోగా దుర్గేశ్వరి

నవతెలంగాణ-బొమ్మలరామారం

వ్యవసాయ శాఖ బొమ్మలరామారం మండల అధికారిగా దుర్గేశ్వరి తుర్కపల్లి నుండి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఏవో పద్మ బీబీనగర్ వ్యవసాయ శాఖలో ఏవోగా బదిలీ అయ్యారు.మండలానికి ఏవోగా పదోన్నతి పొందారు.నేడు బొమ్మలరామారం బదిలీపై వచ్చారు. మంగళవారం విధుల్లో చేరారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులకు నా సహాయశక్తులు సేవలను అందజేశారని తెలిపారు.



ఐదు రోజులపాటు భారీ వర్షాలు

- కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వచ్చే ఐదు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నందున జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, జనజీవనానికి ఎటువంటి ఆటంకం కలుగకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, నూతన రెవెన్యూ చట్టం ముసాయిదా, ధరణి దరఖాస్తులు, ఎల్‌ఆర్‌ఎస్ తదితర అంశాలపై మంగళవారం నాడు ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదురుకోవడానికి జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.స్థానిక పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే నిర్ణయాన్ని కలెక్టర్లు తీసుకోవాలని సూచించారు.భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రి కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్‌లో మున్సిపల్, మెట్రోవాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలిసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఏ సహాయం కావాలన్నా, ఏ సమయంలోనైనా తమను సంప్రదించవచ్చని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురాబోతున్న నూతన రెవెన్యూ చట్టంపై ప్రజల నుంచి విస్తృత స్థాయిలో అభిప్రాయ సేకరణ జరపాలని, ఇందులో భాగంగా ఈ నెల 23 లేదా 24 తేదీలలో జిల్లాల్లో స్థానిక పరిస్థితులను బట్టి నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాపై వివిధ రంగాల మేధావులతో వర్క్ షాప్ నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ధరణి సమస్యలపై గత ప్రభుత్వంలో వచ్చిన దరఖాస్తులతో పాటు ఇటీవల కాలంలో కొత్తగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని, తిరస్కరించిన దరఖాస్తులకు సరైన కారణాలను తెలియజేయాలని సూచించారు. లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే లే-అవుట్ రెగ్యులరైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, నిబంధనల ప్రకారం భూముల క్రమబద్ధీకరణ పకడ్బందీగా జరగాలని, ఎల్‌ఆర్‌ఎస్ క్షేత్రస్థాయి తనిఖీల కోసం స్పెషల్ టీమ్ లతో పాటు హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. మొత్తం ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ను పర్యవేక్షణ అధికారిగా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, జిల్లా స్థానికసంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, భువనగిరి రెంఉన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.



ఈఈ సురేందర్‌రావుకు ఆత్మీయసత్కారం

నవతెలంగాణ-రామన్నపేట

నల్లగొండ జిల్లా కేంద్రంలోని నీటిపారుదల శాఖలో కార్యనిర్వాహక ఇంజనీర్(ఈఈ) గా పనిచేస్తున్న మండలకేంద్రానికి చెందిన బొడ్డు సురేందర్‌రావుకు ఇటీవల నిర్వహించిన భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉత్తమ ఇంజనీర్ పురస్కారంతో కలెక్టర్ నారాయణరెడ్డి, నీటిపారుదల శాఖ, పోలీస్ అధికారులు సత్కరించడంతో మంగళవారం మండల కేంద్రంలో సురేందర్ రావును ఆయన ఆత్మీయులు, స్నేహితులు, వివిధ పార్టీల నాయకులు ఆయనను శాలువాలు, పూల దండలతో ఘనంగా ఆత్మీయంగా సత్కరించారు.సురేందర్‌రావు పేద దళిత వ్యవసాయ కుటుంబంలో జన్మించి, హాస్టల్లో ఉంటూ ప్రభుత్వ బడిలో కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు.ఆయనకు ఈ అవార్డు రావడం అభినందనీయమని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మాజీ యువజన నాయకులు గోదాసు పృథ్వీరాజ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు బందెలరాములు, ఆయన మిత్రులు బొడ్డుశంకరయ్య, దావునూరి వెంకటేశం, వనంఅంజయ్య, చిన్నపాకస్వామి, రామస్వామి, గోదాసు శ్రీనివాస్ పాల్గొన్నారు.



రుణమాఫీ కాని రైతులు దరఖాస్తులు నోడల్ అధికారికి అందజేయాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రూ.2 లక్షల రుణమాఫీ కాని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ రైతులను కోరారు. రైతుల నుండి పంట రుణమాఫీ కాని రైతుల దరఖాస్తుల పరిష్కారం కొరకు ప్రతి మండలంలో మండల నోడల్ అధికారి జిల్లాలో జిల్లా నోడల్ అధికారులను నియమించడం జరిగిందని మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమకి రుణమాఫీ కానట్లయితే వారి యొక్క బ్యాంక్ లోన్ ఎకౌంటు పట్టదార్ పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీలను అప్లికేషన్ తో జత చేసి సంబంధిత మండల వ్యవసాయ అధికారికి/ నోడల్ అధికారికి ఇవ్వాలన్నారు. రెండు లక్షలు రుణం తీసుకున్నట్లయితే రెండు లక్షల కంటే ఎక్కువ ఉన్న పైకము/ డబ్బులు బ్యాంకులో కట్టాలన్నారు. 09.12.2023 తేదీ నాటికి రూ.2 లక్షల కంటే ఎక్కువ ఉన్న అమౌంట్ బ్యాంకులో జమ చేసినట్లయితే ప్రభుత్వం మాఫీ చేసిన రెండు లక్షల రూపాయలు మీ అకౌంట్‌లో జమ చేయబడుతుందని తెలిపారు. పంట రుణమాఫీ జిల్లా నోడల్ అధికారి రాజేష్ 7288878411 సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ పథకాలను విస్తృతంగా సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలి

- ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ,రెంటల్ ఆర్గనైజేషన్‌చైర్మెన్లు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలని, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు తిప్పి కొట్టాలని, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చినప్పటికీ, అధికారంలోకి రావడానికి 10 సంవత్సరాలు పట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు తీసుకొచ్చిన ఘనత మనకు ఉందన్నారు. ప్రతిపక్ష బీఆర్‌ఎస్ ప్రెస్‌మీట్‌లు పెట్టి ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ పథకాల అమలు గురించి , 6 గ్యారెంటీ పథకాల అమలు గురించి సోషల్ మీడియా ద్వారా ప్రజలను గందరగోళ పరుస్తుందని చెప్పారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ పథకాల అమలు గురించి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.

అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

- రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్‌చేశారు. రైతుసంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో అర్హులైన రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని కోరుతూ మంగళవారం పట్టణకేంద్రంలోని మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో రైతుసంఘం నాయకులు, రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ మండలవ్యాప్తంగా రూ.2 లక్షల పంటరుణం తీసుకున్న కొంత మంది రైతులకు రుణమాఫీ వర్తించిందని తెలిపారు.మరికొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు. రైతులు మండల వ్యవసాయశాఖ కార్యాలయం, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మండలవ్యాప్తంగా రైతాంగాన్ని రుణ విముక్తి చేయాలని డిమాండ్‌చేశారు. గ్రామాల్లో దండోరా వేసి రైతుల సమస్యలు గ్రామస్థాయిలో పరిష్కరించాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యురాలు చీరిక అలివేలు, మండల అధ్యక్షులు చీరిక సంజీవరెడ్డి, సీపీఐ(ఎం) మున్సిపల్, మండలకార్యదర్శులు బండారు నర్సింహా, గంగదేవి సైదులు, జిల్లాకమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, రైతుసంఘం నాయకులు జక్కిడి రాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, మునగాల మాసిరెడ్డి, మాదగోని లక్ష్మమ్మ, వరకాంతం పెంటారెడ్డి, వి.నర్సింహ, శ్రీశైలం పాల్గొన్నారు.



ప్రజలను చైతన్యం చేయడమే అంజన్నకు మనమిచ్చే ఘనమైన నివాళి

నవతెలంగాణ-రామన్నపేట

జానపద సాహిత్యాన్ని, కళా రూపాలను పోరాట ఆయుధంగా మార్చుకొని ప్రజాసమస్యలపై ఉద్య మించడమే అంజన్నకు మనమిచ్చే ఘనమైన నివాళి అని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివకుమార్ అన్నారు.స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో మంగళవారం ప్రజానాట్యమండలి మాజీ జిల్లా అధ్యక్షులు, కళ సారథి కారుపోతుల అంజన్న 29వ వర్థంతి నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అక్షర కళ జాత ద్వారా 5వేల మంది కళాకారులను తయారుచేసిన అంజన్న ఒక్క నల్లగొండ జిల్లాలో వీధి వీధిన కాకుండా దేశమంతటా ఢిల్లీ కలకత్తా లాంటి మహా నగరాలలో ఆటా-పాట పల్లెసుద్దుల ద్వారా ప్రజాసమస్యలపై తమ ఆటాపాటలను ఆయుధంగా చేసుకొని ప్రజలను పోరాటలవైపు మళ్ళించి ప్రజలను చైతన్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కందుల హనుమంతు, పండుగ రాజమల్లు, తుర్కపల్లి నరేష్, మండలఅధ్యక్షులు నకిరేకంటి సురేష్, మేడి పృథ్వి తదితరులు పాల్గొన్నారు.





వలిగొండ పై మూసీబిడ్జికి రూ.31 లక్షలు మంజూరు

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి-చిట్యాల రోడ్డుపై వలిగొండ వద్ద మూసి బ్రిడ్జికి రూ.31 లక్షలు కేటాయించినట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి చిట్యాల రోడ్డుపై వెలిగొండ వద్ద మూసీ నదిపై వున్న బిడ్జి గుంతలమయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుచున్నందున అట్టి బిడ్జిపై ఉన్న రోడ్డుకు పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టేందుకు రూ.31లక్షలు మంజూరు చేయించి, పనులు ప్రారంభించినట్లు తెలిపారు.

ప్రపంచ దోమల నివారణ దినోత్సవం

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ యశోద

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి ప్రాథమికఆరోగ్య కేంద్రంలో ప్రపంచదోమల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది, పల్లె దవాఖాన డాక్టర్లకు, సూపర్వైజర్లు ఆశాలకు మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ యశోద హాజరై , మాట్లాడారు. నీటి నిల్వలను ఎప్పటికప్పుడు ఖాళీ చేయించాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, ప్రజలతో వారిచేత దోమల నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రామకృష్ణారావు, జిల్లా అడిషనల్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మనోహర్‌రావు, డాక్టర్ యామిని శృతి పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన సిబ్బందికి సన్మానం

బొల్లెపల్లి పీహెచ్‌సీలో పనిచేసి బదిలీపై వెళ్లిన వైద్య సిబ్బంది శోభారాణి ,అరుణభాయి శ్రీవాణి, వంశీను సత్కరించారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్లు మురళి, తులసి ప్రీతికాంచన, నిఖిల్, విజయ, దివ్య ,పర్యవేక్షణ అధికారులు రమాదేవి,రేణుక, విజయ, ప్రఫుల్ల పుష్ప,సురేష్‌కుమార్, జేవీఎస్.రెడ్డి, అన్వర్,కిరణ్, వసుధ,కస్తూరి, వినోదం మహమూనా, సునంద, సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.



చాముండేశ్వరలయంలో అభిషేకం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం శ్రీ చాముండేశ్వరి ఆలయంలో భక్తులు శ్రావణమాసం పురస్కరించుకుని అభిషేకం నిర్వహించారు. పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణ యజ్ఞ హెూమం నిర్వహించారు. గోత్ర నమాలతో అర్చన చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముల్లింకల రఘునాథ శాస్త్రి , అర్చకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సెప్టెంబర్ 27న ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సెప్టెంబర్ 27న చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఆర్.జనార్ధన్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మూడవసారి కేంద్రంలో అధికారాన్ని చేపట్టిన మోడీ బిజెపి సంకీర్ణ ప్రభుత్వం, గత ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల కొనసాగింపుగానే పాలనను కొనసాగిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని బరితెగించి మాట్లాడడం దేశ కార్మిక వర్గాన్ని మోసం చేయడమేనని ఆరోపించారు.బ్రిటీష్ కాలంలో తీసుకువచ్చిన చట్టాల కంటే అతి భయంకరంగా మోడీ తీసుకువచ్చిన మూడు క్రిమినల్ చట్టాలు ఉన్నాయని, వీటివల్ల దేశ ప్రజలు, సామాన్యులు, కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు.

మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో హోమం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలోని బీసీకాలనీలో భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాసం పురస్కరించుకొని ,సభ్యులు గాయత్రి హోమం నిర్వహించారు.అనంతరం గాయత్రీధారణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాసికంటి ఉపేందర్, పాము మార్కండేయ వెంగళ దాస్, ఆంజనేయులు, అశోక్, మంగళపల్లి నాగరాజు, సిద్దేశ్వర ,వెంకట్, చలం, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ ఆశయాలను సాధిద్దాం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలను భువనగిరిలో కాంగ్రెస్ భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రిన్స్‌చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ మిస్టర్ క్లీన్ ప్రధానిగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. పారిశ్రామిక విప్లవాన్ని తీసుకొచ్చి కంప్యూటర్లు పరిచయం చేశారని గుర్తు చేశారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఏసీ డిపార్ట్ మెంట్ కన్వీనర్ పులిగిల్లా బాలయ్య,కాంగ్రెస్ మండలఉపాధ్యక్షులు చుక్క స్వామి,గుమ్మడేల్లి రమేష్,మండల కార్యదర్శి బొల్లెపల్లి అశోక్,మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు శానుర్ బాబా,బీసీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ నరసింహగౌడ్,గ్రామశాక అధ్యక్షులు. ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండాపురం గణేష్,చిన్నం శ్రీనివాస్, పిట్టలవెంకటేష్,వెంకటేష్ ఉడుత కార్తీక్ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..

రాజపేట : రాజపేట మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నమిల మహేందర్‌గౌడ్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్‌కుమార్ రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నమిల కేదార్‌గౌడ్, మెడిశెట్టి సురేష్, రాంగళ్ళ శ్రీనివాస్, ఎస్ఎస్ఎల్ జిల్లా నాయకులు పెద్దోళ్ల ప్రభాకర్, పుల్లంగారి పోచయ్య, అంకతి రమేష్, పాండవుల బసవరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్‌పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వెల్లంకి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గోదాస్ పృథ్వీరాజ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, వెల్లంకి అధ్యక్షులు ఐయిటి పాముల పెద్దలు, నాయకులు మొహమ్మద్ నాసర్, జెల్ల వెంకటేశం, తాటిపాముల శేఖర్, పున్న నర్సింహ, తాళ్లపల్లి సత్తిరెడ్డి, దొమ్మాటి లింగారెడ్డి, మొహమ్మద్ అక్రమ్, సాల్వేర్ లింగం, కోట సుధాకర్, గురుకు శివ, మొహమ్మద్ బషీర్ దౌల, చొల్లేటి పాండురంగ చారి, లవణం సాయి, గోదాసు శీను, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో రాజీవ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 80వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, రాజీవ్ ట్రస్టు కార్యదర్శి ఎమ్.ఎ.ఖయ్యుమ్, నాయకులు నల్లనర్సింహా, బోయ రామచంద్రం, ఎమ్‌డి.రఫీ, బొడిగె బాలకృష్ణ, ఆవుల యేసు, లింగస్వామి, గోపాల్, సాతిరి రమేష్, బుచ్చిరాములు పాల్గొన్నారు.



రామన్నపేటలో..



భువనగిరిలో..



పీవైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం కాచారం మంగళవారం, ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22, 23 తేదీలలో మహబూబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో పగడాల వెంకన్న నగర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులను జయప్రం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం కాచారంలో శిక్షణా తరగతుల జయ ప్రదం కోసం కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్యార మహేందర్, నమిలే ఎల్లయ్య, సుంచు ఆంజనేయులు, గ్యార నరసింహులు, సుంచు రాములు, గ్యార మాతయ్య, వంగపల్లి యాదగిరి, బీబీనగరం ఐలయ్య, భిక్షపతి, నరేందర్, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ప్రత్యేక శానిటేషన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలో నిర్వహించారు శానిటేషన్ కార్యక్రమం అమలు జరుగుతున్న విధానాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఇన్‌చార్జి కమిషనర్ యాకూబ్ పాషా పర్యవేక్షించి మాట్లాడారు. ప్రజలు కూడా పారిశుద్ధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రంగారావు శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ సిబ్బంది నాగిరెడ్డి అర్పి మంజుల సబిత తదితరులు పాల్గొన్నారు .

పెన్‌పహాడ్ ఏఓకు సన్మానం

నవతెలంగాణ-పెన్ పహాడ్



మండల వ్యవసాయ అధికారిగా నూతనంగా విచ్చేసిన బి అనిల్ కుమార్‌ను మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులు ఫర్టిలైజర్ అండ్ విత్తనాల డీలర్స్ యజమాన్యం మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎరువుల షాపుల దుకాణాల యజమానులు గుండు లక్ష్మీనారాయణ, బిట్టు హరీష్, ముదిగొండ సందీప్, గుండు లక్ష్మీనారాయణ, జడ అభినవ్, జానీ, భీంపంగు ప్రవీణ్, సంతోష్, మహేష్, కనకయ్య, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, ఆంజనేయులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకురాలు అనసూర్యమ్మ మృతి

- నివాళులర్పించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మునగాల



మండల పరిధిలోని నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకురాలు స్వాతంత్ర్య సమర యోధులు ముదిరెడ్డి అనసూర్యమ్మ(85) మంగళవారం అనారోగ్యం మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా బతికిన నాయకురాలు అనసూర్యమ్మ అన్నారు. మునగాల పరిగణాలో కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా ఉన్న నరసింహుల గూడెం గ్రామంలో పార్టీ నిర్మాణం కోసం వారి కుటుంబమే బలైపోయిందని గుర్తు చేశారు. ఆమె ఇద్దరు కుమారుల ను కూడా కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఖాశీం ఖాన్ హంతక ముఠా దారి కాసి అతి దారుణంగా హత్య చే శారని తెలిపారు. ఆమె కుమారులు ముదిరెడ్డి ఆదిరెడ్డి, శ్రీనివాస రెడ్డి పార్టీ ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించాలని చెప్పారు. అది జీర్ణించుకోలేని హంతక ముఠా కత్తులు గొడ్డళ్ళతో నరి చంపారని తెలిపారు. అనసూర్యమ్మ పుట్టినూరు నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామంలో త్యాగాల వారసుల కుటుంబంలో జన్మించారని గుర్తుచేశారు. మెట్టినిల్లు అయిన నరసింహులగూడెంలో కూడా పార్టీ అభివృద్ధి కోసం ఆమె కృషి చేశారన్నారు. వారి కుటుంబానికి సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తరుపున సంతాపం సానుభూతి తెలిపారు. అంతిమ యాత్రలో సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మిట్ట గడుపుల ముత్యాలు, పల్లె వెంకట రెడ్డి, చిన్నపంగి నరసయ్య వీరబోయిన రవి, పార్టీ నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, పార్టీ హుజూర్నగర్ మండల కార్యదర్శి పోషణ పోయిన హుస్సేన్ జిల్లా నాయకులు శీలం శ్రీను మండల నాయకులు షేక్ సైదా వీరబోయి వెంకన్న, పిచ్చయ్య గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, మాజీ ఎంపిటిసి జూలకం టి విజయలక్ష్మి, సిపిఎం శాఖ కార్యదర్శి మారం వెంకటరెడ్డి, అడ్వకెట్ ఉయ్యాల నర్సయ్య, నాయకులు సోమపంగు గురవయ్య, శరబంధ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

విషపూరిత జ్వరాల్ని నిర్మూలిద్దాం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



విషపూరిత జ్వరాలు నిర్మూలన కొరకు దోమలను నివారిద్దాం ,ఆరోగ్యాన్ని పెంచుకుందామని, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ ఉంచడంతోనే దోమలు పుట్టుక జరుగుతుందని, ఇవి మనుషులకు కుట్టడాం వల్లే, విషపూరితమైన మలేరియా డెంగ్యూ జ్వరాలు వస్తున్నాయని చెప్పారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వ లేకుండా చేసి ,దోమలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. కాచి వడపోసిన నీరు, వేడి వేడి ఆహారం తీసుకోవాలన్నారు. బయటి ఆహారం విషమని ఇంటిలో ఆహారం అమృతమన్నారు.



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దంపతులకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయకమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి ఆధ్వర్యంలో మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మీ దంపతుల 30వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజగోపాల్‌రెడ్డి నివాసంలో దేవాలయ ప్రధాన అర్చకులు పెద్దిసుధాకర్‌శర్మ, వెంకటరమణశర్మలచే వేద ఆశీర్వచనంతో రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మీ దంపతులకు పూలబొకే అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, పోలోజు శ్రీలతశ్రీనివాస్‌చారి, తూర్పాటి నర్సింహా పాల్గొన్నారు.



డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చింతలపాలెం

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారని ఎస్సై సైదిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు దొండపాడు గ్రామంలోని డిఏవి శ్రీ విష్ణు విద్యా నికేతన్ హై స్కూల్‌లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్, మత్తుమందు, గుట్కాలపై పోలీసు కళాబృందంతో విద్యార్థిని విద్యార్థులు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఏవి శ్రీ విష్ణు విద్యా నికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సంగీత, జువారి సిమెంట్ అధికారులు, యాజమాన్యం, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ రాజీవ్, హోం గార్డు శ్రీను, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ, చారి, నాగర్జున పాల్గొన్నారు.



ఇమ్రాన్ భాష చిత్రపటానికి జూలకంటి నివాళులు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వంట మాస్టర్ షేక్ నాగుల్ మీరా కుమారుడు షేక్ ఇమ్రాన్ భాష ఇటీవల కాలంలో అనారోగ్య కారణాలతో మరణించాడు. మంగళవారం ఇమ్రాన్ భాష దశదిన కర్మ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ కే.యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, మేళ్లచెరువు, హుజూర్నగర్ మండలాల కార్యదర్శులు సైదులు, హుస్సేన్, సీఐటీయూ జిల్లా నాయకులు శీలం శ్రీను, కుటుంబ సభ్యులు నాగుల్ మీరా పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకుంటూ సేవలో దూసుకెళ్తున్న గౌటె ఫౌండేషన్

- సోషల్ మీడియాలో గౌటె లక్ష్మణ్‌కు అందరి అభినందనలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట పట్టణ కేంద్రంలో గౌటే ఫౌండషన్ సేవతో పాటు ఆపదలో సాయం చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. చైర్మెన్ గౌటె లక్ష్మణ్ తన స్నేహితులు, ఆప్తులతో కలిసి గ్రామంలో ఫౌండషన్ ద్వారా సేవా, సహకారంతో దూసుకెళ్తున్నారు. సోమవారం రాజాపేట మధిర గ్రామం బంటుగూడెంలో దండెంపై బట్టలు అరబెట్టే క్రమంలో ఇద్దరు మహిళలు కర్రె స్వారూప, మచ్చ శారద లను తన వాహనంలో స్వయంగా ఆసుపత్రికి తరంచారు. మెరుగైన వైద్య సేవలకోసం భువనగిరి ఏరియా ఆసుపత్రి కి తరలించారు. ఈ సమయంలో బీర్ల ఫౌండషన్ అంబులెన్సు సేవలను లక్ష్మణ్ వారి ఇద్దరి ప్రణాలకు అపాయం లేకుండా కష్టపడ్డారు . అందులో ఒకరి పరిస్థితి బాగాలేకపోవడంతో 5000 రూపాయలు సాయం చేసి హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి లక్ష్మణ్ తరలించాడు. హైదరాబాద్ కు తరలించిన మచ్చ శారద కోలుకోవడం, భువనగిరి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న కర్రె స్వరూప ఆరోగ్యం మెరుగుపడడం తో లక్ష్మణ్ సంతోషం వ్యక్తం చేసాడు. గతంలో కూడా గౌటె ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్, ఫౌండేషన్ సభ్యులు స్పందించి ఆపదలో ఉన్న వారికి వెంటనే సేవలందించారు. మార్చి 18వ తేదీన రేణిగుంట పరిధిలోని సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా రేణిగుంటకు చెందిన దారలక్ష్మిఆలయ మెట్లు ఎక్కే క్రమంలో కిందపడి తలకు గాయం కావడంతో గౌటె లక్ష్మణ్ ఫౌండేషన్ సభ్యులు ఆలయం వద్ద ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో తాత్కాలిక చికిత్స నిర్వహించి తన వాహనంలో గౌటి లక్ష్మణ్ రాజపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అంతేకాకుండా బసంతాపురం గ్రామానికి చెందిన మెండు తిరుపతిరెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా సకాలంలో తన వాహనంలో ఆసుపత్రికి తరలించి తిరుపతిరెడ్డిని ప్రాణాపాయం నుండి కాపాడారు. లక్ష్మణ్ తోపాటు సేవ చేసిన మెడిశెట్టి సురేందర్, గోళ్లేన నర్సిములు, కర్రె కనకయ్య, గౌటే భాస్కర్ లను గ్రామస్తులు అభినందించారు. ఈ విషయం తెలిసిన పలువురు సోషల్ మీడియాలో గౌటె ఫౌండేషన్ సభ్యులు పూస రాజు, గౌటే కృష్ణ, గౌటే భాస్కర్, గౌటే ప్రశాంత్, వరివడ్ల కనకయ్య, గుర్రం శ్రవణ్, దోమల ఆంజనేయులు, దోమల పాండు, గౌటే అరుణ్, దార్ల నరేష్, లక్ష్మణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

నేడు తుంగతుర్తికి త్రిపుర గవర్నర్ రాక

నవతెలంగాణ-తుంగతుర్తి



నేడు త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి తుంగతుర్తి మండలానికి రానున్నారు. ఆయన మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు నల్లు ఇంద్రసేనారెడ్డి ఇటీవల త్రిపుర రాష్ట్ర గవర్నర్గా నియామకం అయ్యారు. దీనిలో భాగంగానే ఆయన బుధవారం హైదరాబాదు నుండి బయలుదేరి మధ్యాహ్నం రెండు గంటలకు తుంగతుర్తి మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొననున్నారు. అనంతరం ఆయన తాను పుట్టి పెరిగిన గ్రామమైన గానుగుబండకు వెళ్లి అక్కడ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆయన రాకను స్వాగతిస్తూ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లతోపాటు భారీ స్థాయిలో సన్మాన కార్యక్రమాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు,మాజీ ఎంపీ బూర నరసయ్య గౌడ్,బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు భాగ్యరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

ఎస్సీ కాలనీలో వైద్య శిబిరం

నవతెలంగాణ-మునగాల



మండల కేంద్రంలోని ఎస్సి కాలనీలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాహశీల్దారు వలిగొండ ఆంజనేయులు ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ మాట్లాడారు.ప్రజలు వ్యక్తి గత శుభ్రతను పాటించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. వ్యాదుల భారీ న పడిన బాధితు లు ప్రభుత్వ వైద్యశాలలను సద్వి నియోగంచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

26న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

26న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు లేఖ పంపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో దోమల వ్యాప్తి చెందుతున్నాయని దాని కారణంగా పట్టణంలో అన్ని ప్రాంతాలలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ విషజ్వరాలు సోకుతున్నాయని తెలిపారు.గత మున్సిపల్ అత్యవసరసమావేశంలో పట్టణంలోని ప్రధాన మురికికాల్వ పూడిక తీయాలని ఆమోదం తెలిపినట్లు గుర్తు చేశారు. సమావేశం జరిగి 50 రోజులు కావస్తున్న ఇప్పటివరకు పూడిక తీయకపోవడంతో అందులో వ్యర్థాలు చేరి పారిశుధ్యం లోపించిందన్నారు.తద్వారా దోమలు వ్యాప్తి చెందడంతోపాటు ప్రజలను కుట్టుతుండడంతో అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు.తక్షణమే సమావేశం నిర్వహించి పారిశుధ్య మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



గ్రామాల్లో స్వచ్ఛతపై ప్రత్యేకదృష్టి సారించాలి

నవతెలంగాణ-పెద్దవూర

కార్యదర్శులు అందుబాటులో ఉండి మండలంలోని ప్రతి గ్రామంలో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ ఉమాదేవి అన్నారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వచ్ఛదనం-పచ్చదనంపై పంచాయతీ కార్యదర్శులు, మండలస్థాయిఅధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.స్వచ్ఛదనం-పచ్చదనం కింద గ్రామాలలో పారిశుధ్య, తాగునీటి సరఫరా, ఇంకుడుగుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, సీజనల్‌వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధికుక్కల దాడులనివారణ చర్యలు,శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు పక్కాగా అమలు చేయాలన్నారు.గ్రామాలకు, పట్టణాలకు వచ్చే దారుల వెంబడి ప్లాస్టిక్ చెత్త కనిపించవద్దన్నారు.గ్రామాలలో ఉన్న మల్టీపర్పస్ వర్కర్లను వినియోగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.గ్రామాల్లో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్‌యార్డులను వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామాల్లో గుంతలరోడ్లను పూడ్చి వేయాలని, అవసరమైన రోడ్ల మరమ్మతు పనులు పూర్తి చేయాలని,నీరు నిల్వ ఉండకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలని, అదేవిధంగా మురికి కాలువలో, అధికంగా ఉన్న ప్రాంతాలలో దోమలు రాకుండా ఆయిల్‌బాల్స్ వేయాలని సూచించారు. అనంతరం జిల్లా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డును కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా అందుకున్న చలకుర్తి ఫీల్డ్ అసిస్టెంట్ రమావత్ రామునాయక్‌ను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుధీర్, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-పెన్ పహాడ్



పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు సంధ్యాల వినోద్, నల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని అనాజీపురం మోడల్ స్కూల్, జెడ్పీ ఉన్నత పాఠశాల, దోసపహాడ్ ప్రాథమిక పాఠశాల, అన్నారం జెడ్పీ ఉన్నత పాఠశాల, పొట్లపహాడ్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు 2024-25 సంవత్సర పీఆర్టీయూ సభ్యత్వ నమోదు చేశారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు, మాస పత్రిక సంపాదక కమిటీ సభ్యులు తంగేళ్ల జితేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, మామిడి వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు యరగాని లింగయ్య రాచూరి కృష్ణయ్య మండన్ కిరణ్, నయీమ్, సతీష్, సలీం పాల్గొన్నారు.



పీహెచ్‌సీలో ఆధ్వర్యంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-నాంపల్లి

వర్షాల కారణంగా విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో నాంపల్లి మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామంలో మంగళవారం నాంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్ ప్రజలకు విషజ్వరాలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పసునూరు పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ దువ్వ నవీన్, గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మారెడ్డి, ఏఎన్ఎం పార్వతి, ఆశావర్కర్లు అంజమ్మ రజిత, అరుణ, చెన్నమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

నిందితున్ని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కలకత్తాలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని ఎన్‌హెచ్ ఆర్‌సీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్‌పాషా కోరారు.. మంగళవారం ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద ర్యాలీ నిర్వహించి మౌనం పాటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రైన్ ఈ డాక్టర్ని హత్య చేసిన నిందితుడికి శిక్ష పడేంత వరకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ పోరాడుతుందని, దేశంలో ఇలాంటి సంఘటన జరగడం యావత్ భారతదేశానికి సిగ్గుచేటన్నారు.ఈ కార్యక్రమంలో నరేష్, సత్యనారాయణ, ఆరిఫ్ ,మల్లేష్ ,యాదయ్య రాజేష్, యాదమ్మ శ్రీనివాస్ ,యాదగిరి, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్



ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ షేక్‌మొయిద్ అన్నారు.మంగళవారం మండలంలోని ఐలాపురం గ్రామంలో జ్వరాలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఇంటి వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే వ్యాధులు దరి చేరవన్నారు.దోమల నివారణకు ప్రతిరోజు ఫాగింగ్ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ, కాంతమ్మ, సైదా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మండల వ్యవసాయ అధికారిగా పెండోట గణేశ్



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

మండల వ్యవసాయ అధికారిగా పెండోట గణేష్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వ్యవసాయ అధికారి మల్లారెడ్డి బదిలీపై వెళ్లగా ఆయన నూతన వ్యవసాయ అధికారిగా విధుల్లో చేరారు.

వ్యవసాయ విస్తరణ అధికారిగా ఝూన్సీ

నవతెలంగాణ-కోదాదరూరల్



మండల పరిధిలోని కాపుగల్లు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా ఝూన్సీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె చిమిర్యాల క్లస్టర్ నుంచి కాపుగల్లుకు వచ్చారు. ఈ సందర్భంగా రైతు వేదికలో వివిధ కారణాల చేత రుణమాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | ఆగస్టు21, 2024 | www.navatelangana.com

పోచంపల్లి వ్యవసాయ అధికారిగా శైలజ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



పోచంపల్లి మండల వ్యవసాయ అధికారి శైలజ మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి రైతు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ల్యాబ్‌లో అగ్రికల్చర్ అధికారిగా పనిచేస్తున్న శైలజ పోచంపల్లి వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో పోచంపల్లి.పని చేసిన ఎజాస్ అలీఖాన్ బదిలీపై రామన్నపేట మండల వ్యవసాయ అధికారి వెళ్లారు.

బైరాంనగర్ కురుమ సంఘం అధ్యక్షులుగా నంద మల్లేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం బైరాన్‌నగరం గ్రామంలో కురుమ సంఘం అధ్యక్షులుగా నంద మల్లేశంను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గవ్వల ప్రభాకర్, కార్యదర్శిగా గవ్వల యాదగిరి, సహాయ కార్యదర్శి నంద నరసింహులు, నంద మైసయ్య, గవ్వల చిన్న భూమయ్య, గవ్వల పెద్ద భూమయ్య, గవ్వల మల్లేశం, చిమ్మి బాలయ్య కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ గవ్వల ఐలయ్య, చిలువోజి చీర బీరప్ప తదితరులు పాల్గొన్నారు.



మురికి కూపాలు...!

- వ్యర్థాలతో నిండిపోయిన కాలువలు
- వ్యాప్తి చెందుతున్న దోమలు, ఈగలు
- మున్సిపల్ ఆమోదం ఉన్న కానీ పారిశుధ్య పనులు
- అనారోగ్య పాలవుతున్న ప్రజలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ అభివృద్ధి చెందిన ప్రాంతంగా పేరు ఉన్నది. లక్షన్నరపైగా జనాభా ఉన్న మిర్యాలగూడ మున్సిపాలిటీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. పట్టణంలో ప్రధాన మురికి కాలువలు ఉన్నాయి. పనిపాడు సీతారాంపురం బంగారిగడ్డ షాపు నగర్ రాంనగర్ మీదుగా విద్యానగర్ కాలనీ వరకు ఒక మురికి కాలువ ఉన్నది. రైల్వేస్టేషన్ నుంచి అశోక్‌నగర్, హనుమాన్ పేట, ముత్తిరెడ్డికుంట వరకు మరొక మురికి కాల్వ ఉన్నది. ఈ కాల్వ నిత్యం నీటితో పారుతుంది. గత ఏడాది గా సరిగ్గా వర్షాలు లేక పోవడంతో కాల్వలో చెత్తాచెదారం, కంపచెట్లు, వ్యర్థాలతో నిండి ఉన్నది. వ్యర్థాల మధ్య మీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పందులు ఈగలు సైరవిహారం చేస్తున్నాయి. దీంతో దోమలు ఈగలు వ్యాప్తి చెందడంతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్‌కావడంతో సీజనల్‌వ్యాధులు, విషజ్వరాలు ప్రబలి ప్రజల తీవ్ర అనారోగ్యాపాలౌతున్నారు.

ఆమోదం పొంది 50 రోజులైనా కానీ పారిశుధ్య పనులు

ప్రధాన మురికి కాలువలలో వ్యర్థాలను తొలగించి పారిశుధ్యని మెరుగుపరిచేందుకు జులై ఒకటో తేదీన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు వెంటనే పారిశుధ్య పనులు చేపట్టాలని దానికి అవసరమైన టెండర్లు పిలవాలని కౌన్సిల్ తీర్మానం చేసింది. తీర్మానం జరిగి 50 రోజులవుతున్న ఇప్పటివరకు టెండర్లు పిలవలేదు దీంతో పనులు కూడా ఇంకా ప్రారంభం కాలేదు. దాని ఫలితంగా మురికికాలువలలో వ్యర్థాలు నుండి పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది.

చర్చకు దారి తీసిన చైర్మెన్‌లేఖ

మున్సిపాలిటీలో అన్ని తానే వ్యవహరించిన మున్సిపల్ చైర్మెన్ పారిశుధ్య పనులు చేపట్టే విషయంలో మంగళవారం కమిషనర్‌కు చైర్మెన్ లేఖ రాయడం పట్ల చర్చకు దారి తీసింది. గతంలో చైర్మెన్ టెండర్లు పిలిచి పారిశుధ్య పనులు చేపట్టిన పాలకవర్గం ఇప్పుడు ఆ పని చేయించడంలో విఫలం చెందారనే ఆరోపణలు వినిపి స్తున్నాయి. చివరికి మురికి కాలువలలో పూడిక తీయించక పోవడంతో సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే చైర్మెన్ కమిషనర్‌కు లేఖ రాయడం పట్ల అధికారులు, ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయం లోపించిందన్న చర్చ జరుగుతుంది.



బత్తాయి తోటలను సందర్శించిన నాగపూర్ శాస్త్రవేత్త బృందం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తిప్పర్తి మండలంలోని తిప్పలమ్మగూడెం, జొన్నగడ్డలవారిగూడెంలో బత్తాయి తోటలను మంగళవారం నాగపూర్ శాస్త్రవేత్త బృందం, కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వ విద్యాలయంలో శాస్త్రవేత్త బృందం పరిశీలించింది. గత నెల 8న నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్రకు,11న ఉద్యానవన శాఖ కమిషనర్‌కు నల్లగొండ జిల్లా బత్తాయి బాధిత రైతుల బృందం పెట్టుకున్న అర్జీమేరకు తిప్పర్తి, నిడమనూరు, గుర్రంపోడ్, నల్లగొండ మండలాల్లో (21,22) రెండు రోజుల పాటు ఈ బృందం బాధిత రైతులు బత్తాయి తోటలను పరిశీలించనుంది. తిప్పలమ్మగూడెం బత్తాయి రైతు గుర్రం మాధవరెడ్డి, జొన్నగడ్డలగూడెం రైతు భూపాల్‌రెడ్డి తోటలల్లో బృందం పరిశీలించడంతో పాటు ఆకులు, కాండం, కాయలు, భూసార పరీక్షల నిమిత్తం శాంపిల్స్ సేకరించారు. అనంతరం డాక్టర్ దర్శన్ కడం మీడియాతో మాట్లాడుతూ రైతుల తోటల్లో సమస్యలు గుర్తించి శాంపుల్స్ తీసుకోవడం జరిగిందన్నారు. నాగపూర్‌కు వెళ్లిన అనంతరం వాటిపై పరీక్షలు నిర్వహించి అనంతరం రైతులకు తగు సూచనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేశ్, డాక్టర్ తిరుగునాన్నావెల్, డాక్టర్ కిరణ్‌కుమార్ కొమ్ము,, డాక్టర్ వెంకట రమేశ్, డాక్టర్ సురేశ్ కుమార్‌రెడ్డి, జాయింట్ డైరెక్టర్ బాబు, నల్లగొండ ఉద్యానవన శాఖ అధికారి సాయిబాబా, నల్లగొండ హెచ్‌ఓ ప్రవీణ్, నకిరేకల్ హెచ్‌ఓ అనంతరెడ్డి, నిడమనూరు హెచ్‌ఓ మురళీ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు జూలకంటి గణేష్‌రెడ్డి, గోళి సత్తిరెడ్డి పాల్గొన్నారు.





వయ్యారిబామ సమస్యాత్మకమైన కలుపు

- ప్రధాన శాస్త్రవేత్త శ్రీదేవి

నవతెలంగాణ-రాజపేట

వయ్యారిబామ సమస్యాత్మకమైన కలుపు మొక్క అని వాటిని నివారించకపోతే ప్రజలు, రైతులు అనారోగ్య బారిన పడతారని జాతీయ పరిశోధన సంస్థ హైదరాబాద్ శాస్త్రవేత్త డాక్టర్ బి. శ్రీదేవి అన్నారు. మంగళవారం రాజాపేట క్లస్టర్ రైతు వేదిక వద్ద సమీప ప్రాంతాలలో వయ్యారి భామను నివారించే పద్ధతిని వ్యవసాయ శాఖ అధికారులు ఎం. అపర్ణ, అంజయ్య, ప్రిణీత, వినీత ల సహకారంతో రైతులకు వివరిస్తూ అవగాహన కల్పించారు. వయ్యారిభామ చాలా సమస్యాత్మకమైన కలుపని, పార్థినిన్ అనే రసాయనం ఉన్నందున చర్మ సంబంధ వ్యాధులు ఇతర అనారోగ్యాలు కలగజేస్తాయన్నారు. పూతదశకు రాకముందే తొలగించాలని దీనిని నివారించవచ్చని వివరించారు. ఏక వార్షిక సమస్యాత్మక మొక్క ఒక్కొక్క మొక్క నుండి 5వేల నుండి 25 వేల విత్తనాలు వస్తాయని మొలిచి పెద్దదై బంజరాభూముల నుండి పంట పొలాల వరకు వేగంగా విస్తరిస్తాయన్నారు. పూతకు ముందే నిర్మూలిస్తే చాలా రకాల ఉపయోగం ఉండడంతో పాటు రైతుకు ఎరువుగా మారనుందని తెలిపారు. వయ్యారీబామతో సారవంతమైన కంపోస్ట్ తయారీ చేయవచ్చునని వివరించారు. పశువులపెంట కొంచెం యూరియా కంపోస్టుపిట్టులో వేసి మూడు నెలల తర్వాత ఏదైనా ఉపయోగించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కురారం, బొందుగుల, పారుపల్లి, జాల, పాముకుంట, రాజాపేట స్థానిక రైతులు, ఆర్థిక శాస్త్రవేత్త పరిశోధన సంచాలకులు డాక్టర్ లక్ష్మీప్రసన్న రైతులు పాల్గొన్నారు.

ఆదిలోనే ఆగిపోయిన శివగంగా ఎత్తిపోతల పథకం

నవతెలంగాణ-చింతలపాలెం

సోమవారం ప్రారంభించిన శివగంగా ఎత్తిపోతల పతకం ప్రారంభించిన తొలి రోజు కొద్ది గంటలలోనే వెల్లటూరు గ్రామానికి చెందిన గడ్డం వీరయ్య పత్తిచేలో పైపులు పగిలి ఆగిపోయాయి. లిఫ్ట్ పైపులు పగిలి మూడు ఎకరాల పత్తి పంట కొట్టుకు పోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకుంటది అనుకున్న సమయంలో మళ్లీ పైపులు పగిలి పోయి లిఫ్ట్ ఆగిపోవడము వలన రైతులను కష్టాల పాలు కావచ్చని ఈ లిఫ్ట్ కింద వేల ఎకరాల పత్తి, మిర్చి తోటలు సాగు చేయడం జరుగుతుందని, లిఫ్ట్ ఆగిపోతే పత్తి, మిర్చి తోటలు ఎండిపోతాయాని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పదిరోజుల్లో ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి

- కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్‌లో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



రాష్ట్రంలో విస్తృతంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదురుకోవడానికి జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు,నూతన రెవెన్యూ చట్టం-2024 ముసాయిదా, ధరణి దరఖాస్తులు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి, జిల్లా కలెక్టర్లతో మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఐదు రోజుల్లో వర్షాలను దృష్టిలో పెట్టుకుని కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలిసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురాబోతున్న నూతన రెవెన్యూ చట్టం 2024 పై ప్రజల నుంచి విస్తృత స్థాయిలో అభిప్రాయ సేకరణ జరపాలని ఇందులో భాగంగా ఈ నెల 23, 24 తేదీల్లో ఆయా జిల్లాల్లో స్థానిక పరిస్థితులను బట్టి నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాపై వివిధ రంగాల మేధావులతో వర్క్ షాప్ నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద మొదటి దశలో వంద ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు రోజులలో వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ఇరిగేషన్ అధికారులు జిల్లాలోని అన్ని ట్యాంకులను పరిశీలించాలని వాటి పూర్తి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి అధికారులు బ్రిడ్జిలు, కాజువేలను పరిశీలించాలని, వరదల వల్లఎలాంటి నష్టం జరగకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌లు అర్బన్ లో లోతట్టు ప్రాంతాలను గుర్తించాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరదల వల్ల ఎలాంటి సమస్య వచ్చిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనైనదని, నెంబర్ 6281492368 కు ఫోన్ చేసి సత్వర సహాయం పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా, ఇరిగేషన్ ఈఈ సత్యనారాయణ, సిపిఓ కిషన్, ఇరిగేషన్ ఇఇ శ్రీనివాస్,పి ఆర్ ఈఈ మాధవి,ఆదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రానున్న మూడు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపినందున అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. హైదరాబాద్‌లో ఆమె మంగళవారం వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. రాష్ట్రంలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు కొ సాగుతున్నందున ఏవిధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలుగ కుండా అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మంగళవారం నాడు జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితులను సి.ఎస్ సమీక్షించారు. ఇప్పటికే వివిధ జిల్లాల్లోని చెరువులు, కుంటలు నిండి ఉన్నాయని, ఆయా చెరువులకు గండ్లు పడడం, తెగిపోకుండా ఉండేందుకు తగు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఉధృతంగా ప్రవహించే కాజ్-వే లు, కల్వర్టులు, వంతెనలవద్ద ముందు జాగ్రత్త చర్యగా తగు భద్రతా ఏర్పాట్లను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ అంజనీకుమార్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రజత్‌కుమార్, అరవింద్‌కుమార్, సునీల్‌శర్మ పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, విపత్తుల నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా, ఫైర్ సర్వీసుల శాఖ డీజీ నాగిరెడ్డి, జలమండలి ఎండి దాన కిషోర్, జీహెచ్ ఎంసీ కమీషనర్ రొనాల్‌రోస్ , ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ విరివిరిగా మొక్కలు నాటాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణ పరిసర గ్రామాలలో వాతావరణ సమతుల్యం కోసం ప్రతి ఒక్కరూ విరివిరిగా మొక్కలు నాటాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణ శివారు గూడూరు సమీపంలోని కీర్తి రైస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో యాజమాన్యం మేనేజింగ్ పార్ట్నర్స్ రేపాల అంతయ్య, రేపాల పురుషోత్తం, చీదల్ల చంద్రశేఖర్, శ్రీపతి రవికుమార్, రేపాల వెంకటేష్ ఆధ్వర్యంలో రైస్మిల్ పరిసరాలలో వనమహోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మిల్లర్లతో కలిసి మొక్కలు నాటారు. కాలుష్య నివారణ కోసం పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ మాట్లాడుతూ పండ్ల మొక్కలు కాలుష్య నివారణ మొక్కలను నాటాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ చైర్మన్ భార్గవ్‌లకు కీర్తి రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం రేపాల అంతయ్య ఆధ్వర్యంలో శాలువాలతో పూల మొక్కలను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రాష్ట్ర కార్యదర్శి రేపాల మధుసూదన్, మిల్లర్స్ జిల్లా నాయకులు డాక్టర్ బండారు కుశలయ్య, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి(బాబి) మిల్లర్స్ మాజీ అధ్యక్షులు మంచుకొండ వెంకటేశ్వర్లు,గుడిపాటి నవీన్, రాజేందర్, రిటైర్డ్ కెఎన్ఎమ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పందిరి రవీందర్, ప్రముఖ రైస్ మిల్లర్లు కర్నాటి లక్ష్మీనారాయణ, రంగా రంజిత్, రంగ శ్రీధర్,మాశెట్టి శ్రీనివాస్, పైడిమరి సురేష్, పైడిమరి రంగనాథ్, జనార్ధన్, తల్లం అశోక్, కాంగ్రెస్ నాయకులు రామలింగ యాదవ్, శ్రీనివాసం తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

అర్హత ఉన్న ప్రతి రైతుకు పంట రుణమాఫీ వర్తింపచేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో రైతుసంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 44 లక్షల మంది రైతు ఋణ మాఫీకి అర్హత ఉంది ఉండగా మూడు దశల్లో నిర్వహించిన రుణమాఫీలో కేవలం 22 లక్షల మంది రైతులకే వర్తించిందని, దీంతో కేవలం 50 శాతం రుణమాఫీ మాత్రమే అయినట్లు ఉందన్నారు. చాలా మంది రైతులు రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లుగా రుణమాఫీ అవుతుందని వేచి చూసున్నారన్నారు. అన్ని అర్హతలున్నా చాలా మందికి మాఫీ కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ కాక చాలామంది రైతులు బ్యాంకులు, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నా వారి వద్ద కుడా ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో 31 వేల కోట్ల పంట రుణమాఫీ చేస్తామని ప్రకటించి, రాష్ట్ర బడ్జెట్‌లతో 26 వేల కోట్లు కేటాయించి, 17,933 కోట్లు మాత్రమే విడుదల చేసి రుణమాఫీ పూర్తి చేశామని ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. రేషన్ కార్డులు లేనివారికి కూడా రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన మాట ఇప్పటికీ అమలు కావడం లేదని అది ఆచరణలో పెట్టాలని కోరారు. రీ షెడ్యూల్ చేసిన రైతుల రుణాలను రుణమాఫీలోకి తీసుకోవాలని సూచించారు. రైతుసంఘం ఆధ్వర్యంలో రామన్నపేట మండలంలో సర్వే నిర్వహించామని ఎస్‌బిఐలో 3వేల మంది లోన్ తీసుకుంటే 1500 మందికి, పీఏసీఎస్‌లో 720 మందికి 330 మందికి, కెనరాబ్యాంకు 1100 మందికి గాను 400 మందికి, గ్రామీణ వికాస్ బ్యాంకులో 1100 మందికి గాను 400 మందికి మాత్రమే ఇప్పటికీ మాఫీ అయ్యిందన్నారు. రుణమాఫీ కానీ అర్హులైన రైతులందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెలపెంటయ్య, మండలకార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతుసంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, పండుగ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు



నూతన ఎమ్మెల్సీలను సన్మానించిన ఎమ్మెల్యే సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి



గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నుకోబడిన కోదండరాంరెడ్డి, అమర్ అలీఖాన్‌లను సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాంబర్లో, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో కలిసి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలిలో ప్రజావాణి సమర్ధవంతంగా వినిపించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలని కోరారు.

మూసీ ఉధృతంగా ప్రవహించడంతో..

భూదాన్‌పోచంపల్లి-బీబీనగర్ మధ్య నిలిచిన రాకపోకలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మంగళవారం తెల్లవారుజాము నుండి నుండి జంట నగరాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు మూసి ఉధతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. జూలూరు రుద్రవెల్లి బ్రిడ్జి పైనుండి వరద నీరు ప్రవహిస్తుండడంతో అధికారులు పోలీసులు రహదారి క్లోజ్ చేసి ప్రయాణికులను వెనక్కు మళ్లించారు. వాహనాలను కపురాయిపల్లి,పెద్దరావులపల్లి నుండి బీబీనగర్‌కు మళ్లించారు. ప్రయాణికులు రెండు మూడు రోజులు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా ఎవరు బయటికి రావొద్దని తెలియజేశారు. భద్రతా సిబ్బందిని అక్కడ ఏర్పాటు చేశారు. పలువురు ప్రయాణికులు మాట్లాడుతూ బిడ్జి నిర్మాణం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ప్రభుత్వాలు ఇప్పటివరకు నెరవేర్చలేదని బిడ్జి నిర్మాణం చేపట్టినట్లయితే ఇలాంటి ఇబ్బందులు వచ్చేటి కావని పోచంపల్లి నిత్యం వేలాదిమంది యాదాద్రి జిల్లాకు బీబీనగర్ ఆస్పత్రికి చాలామంది ఈ రోడ్ల ప్రయాణం చేస్తుంటారు .భారీ వర్షాల వల్ల ప్రయాణాలు చాలా ఇబ్బందులు కలుగు తున్నాయి. ప్రయాణం చేయాలంటే పెద్దరావులపల్లి, బట్టుగూడెం, పిల్లాయిపల్లి ఆయా గ్రామాల నుండి ప్రయాణం చేయాల్సి వస్తుంది. సంవత్సరాలు గడుస్తున్నా బిడ్జి నిర్మాణపనులు సాగడం లేదు. గత ఎన్నికల్లో పోచంపల్లి- బీబీనగర్ మండలాల మధ్య జూలూరు రుద్రవెల్లివంతెన కంగిపోవడం వల్ల ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు ప్రాణాలను అరిచేతులు పెట్టుకొని ప్రయాణం చేయాల్సి స్తుంది. ప్రజాపతినిధులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వం బిడ్జి నిర్మాణపనులు ప్రజాప్రతినిధులు వేయిస్తానని చెప్పి సంవత్సరాలు గడుస్తున్న బిడ్జి నిర్మాణపనులు మాత్రం నిలిచిపోయాయి. ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకొని బిడ్జి నిర్మాణపనులను వెంటనే చేపట్టాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.



శ్రీ రేణుక ఎల్లమ్మ దర్శించుకున్న సినీ నిర్మాత పంజాలవెంకట్‌గౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని శ్రావణమాసం సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం సినీ నిర్మాత పంజాల వెంకట్ గౌడ్ కైలాసపురంలో దర్శించుకున్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, బృంద సభ్యులు మేళాతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామప్రశాంతి ఆధ్వర్యంలో దేవాలయ ఆవరణలో భక్తులకు సామూహిక రక్షాబంధన కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామ ప్రశాంతి శ్రీధర్ దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పూజ స్టోర్ వ్యాపారి శ్రీనివాస నాయుడు, గౌడ సంఘం రాష్ట్ర యువ నాయకుడు వై.శశాంక్‌గౌడ్, మదర్‌డెయిరీ పాల సంఘం మాజీ చైర్మెన్ బెజ్జాల విశ్వనాథం గుప్తా, మదర్ డెయిరీ డైరెక్టర్ వేముల సంజీవరెడ్డి, కురుమసంఘం నాయకులు మోరే రాజయ్య, హరేరామ హరే కృష్ణ భక్త బృందం సభ్యులు డాక్టర్ ఎం.దయాకర్ కవిత, బాలలక్ష్మిగౌడ్, సోమేశ్వర కిరాణా జనరల్‌స్టోర్ అధినేత జి.ఆంజనేయులు, మిల్క్ సెంటర్ యజమాని గుండా వీరేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యం చేసిన నాయకుడు అంజన్న

- ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామీణ ప్రాంతంలో పేదప్రజలు చదువుకోవాలని చైతన్యవంతం కావాలని తమ సమస్యలపై పోరాటం చేసే విధంగా వారిని చైతన్యం చేసిన నాయకుడు అంజన్న అని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న అన్నారు. కళాశారది కారు పోతుల అంజన్న 28వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక ప్రజానాట్యమండలి ఆఫీసు లో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. కామ్రేడ్ కారు పోతుల అంజన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా సాక్షరత ఉద్యమంలో తన కళా జీవితం ప్రారంభించి 5000 మంది కళాకారులను తయారు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. క్రమశిక్షణకు మారు పేరుగాంచిన నాయకుడు అంజన్న అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి యాతాకుల ప్రవీణ్,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారులు బచ్చలకూరి స్వరాజ్యం, సంగీతం మాస్టర్ బాసంపల్లి యాదగిరి, అద్దంకి ఆశీర్వాదం, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

